# ఆటలంటే మాకిష్టం...

పల్లవి: ఆటలంటే మాకిష్టం - పాటలంటే మాకిష్టం
ఆటల కన్నా పాటల కన్నా ...
ఆటల కన్నా పాటల కన్నా - అల్లరి పనులే మాకిష్టం
- అల్లరి పనులే మాకిష్టం
లాల లల్లా లల్లల్లా లాల లల్లా లల్లల్లా
లాల లల్లా లాల లల్లా లాలా లల్లల్లా

చరణం: మిఠాయిలంటే మాకిష్టం - సినిమాలంటే మాకిష్టం
మిఠాయి కన్నా సినిమా కన్నా ...
మిఠాయి కన్నా సినిమా కన్నా - షికార్లు కొట్టుట మాకిష్టం
- షికార్లు కొట్టుట మాకిష్టం
లాల లల్లా లల్లల్లా లాల లల్లా లల్లల్లా
లాల లల్లా లాల లల్లా లాలా లల్లల్లా

చరణం: పిట్టలంటే మాకిష్టం - పువ్వులంటే మాకిష్టం
పిట్టల కన్నా పువ్వుల కన్నా ...
పిట్టల కన్నా పువ్వుల కన్నా - చెట్లు ఎక్కడం మాకిష్టం
- చెట్లు ఎక్కడం మాకిష్టం
లాల లల్లా లల్లల్లా లాల లల్లా లల్లల్లా
లాల లల్లా లాల లల్లా లాలా లల్లల్లా

చరణం: పాఠాలంటే మాకిష్టం - టీచర్లంటే మాకిష్టం
పాఠం కన్నా టీచర్ కన్నా ...
పాఠం కన్నా టీచర్ కన్నా - బడికి సెలవుంటే బహు ఇష్టం
- బడికి సెలవుంటే బహు ఇష్టం
లాల లల్లా లల్లల్లా లాల లల్లా లల్లల్లా
లాల లల్లా లాల లల్లా లాలా లల్లల్లా

చరణం: వెన్నెలంటే మాకిష్టం - వర్షమంటే మాకిష్టం
వెన్నెల కన్నా వర్షం కన్నా ...
వెన్నెల కన్నా వర్షం కన్నా - అమ్మ ముద్దులే మాకిష్టం
- అమ్మ ముద్దులే మాకిష్టం
లాల లల్లా లల్లల్లా లాల లల్లా లల్లల్లా
లాల లల్లా లాల లల్లా లాలా లల్లల్లా

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com